
18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 14 మార్చి 2025
పేజీలు : 9

# ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు



## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(మార్చి 13)ః వికారాబాద్ నియోజకవర్గం, వికారాబాద్ జిల్లాతో పాటుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.హోలీ పండగ సంతోషంగా జరుపుకునే రంగుల ఉత్సవని,వయసుతో సంబందం లేకుండా పిల్లలు, పెద్దలు అందరు కూడా ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ కేరింతలతో జరుపుకునే పండుగ హోలీ అని తెలిపారు.ఆరోగ్య రక్షణ దృష్ట్యా సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ ఎలాంటి ప్రమాదాలకు గురవ్వకుండా జాగ్రత్తగా స్నేహితులు, కుటుంబసభ్యులతో ఉత్సాహంగా హోలీ పండగను జరుపుకోవాలని ఆయన తెలిపారు.


# తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు జన్మదిన వేడుకలు

### కవితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 13): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు నడపడంలో క్రియాశీలక పాత్ర పోషించిన తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు మాజీ ఎంపీ శాసనమండలి సభ్యురాలు పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రులు శాసనసభ్యులు ఎమ్మెల్సీలు తోపాటు మాజీ విద్యా శాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... కేక్ కట్ చేసి పూల బొకేలతో జన్మదిన వేడుకలు స్వగృహంలో జరుపుకున్నారు. నూరేళ్లు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఎల్లవేళలా ఉండాలని పలువురు నేతలు ఆశీర్వదించారు. పలువురు నేతలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూతురు కల్వకుంట్ల కవిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్సీలు, అభిమానులు కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి




## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకర్‌పల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13) ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం రోజున శంకర్‌పల్లి మండలంలోని మోకిలా గ్రామంలో ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం కోట్ల రూపాయలను వెచ్చించి ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను తీసుకొస్తుందని అన్నారు. పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు అందించడమే కాకుండా త్వరలోనే ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతులకు రూపాయలు రెండు లక్షల వరకు రుణమాఫీ, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మిగతా 2లో

# ప్రజలకు మెరుగైన వైద్యం అందిచాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




పూడూర్, మేజర్‌న్యూస్ (మార్చి 13)ః ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు. గురువారం పూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి తో కలసి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, లాబరేటరీ, మందుల నిల్వ గదితో పాటు ఔట్ పేషెంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులు పనులను త్వరితగతిన చేపట్టాలని అదేవిధంగా ఆసుపత్రి, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా లైట్లు, ఫ్యాన్లు సమకూర్చాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ పరీక్షలు, గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రసవాల వివరాలపై ఆయన ఆరా తీశారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఏవైనా మందుల లోటు ఉంటే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే అవసరమైన మందులను సరఫరా చేయిస్తానని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అకస్మిక తనిఖీలో తహసిల్దార్ భరత్ గౌడ్, డాక్టర్ దేవికా రెడ్డితో పాటు ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.

# రంగుల కేళీ...

## - ముగిసిన కామదహనం - నేడే హోలీ





3 లో

ప్రతి సంవత్సరం చైత్ర మాసంలోని కృష్ణ పక్ష ప్రతిపాద తిథినాడు హోలీ పండుగను జరుపుకుంటారు. ఈ సారి హోలీ పండుగ 14న శుక్రవారం జరుపు కుంటారు. రుతు ఆగమనానికి సంకేతం. రాలే ఆకులు రాలుతూ ఉంటే, వచ్చే ఆకులు వస్తూ వుంటాయి. పాతకోరికలు మరుగునపడుతూ ఉంటే కొత్త కోరికలు చిగురులు తొడుగుతూ ఉంటాయన్నమాట.. అందుకు ప్రతీకగా జరుపుకునే పండగే హోలీ. మనిషి జీవితం రాగరంజితంగా, సప్తవర్ణ శోభితంగా ఉండాలన్నది హోలీ సందేశం.

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 13) :**

# సకాలంలో ఇంటి పన్నులు చెల్లించండి....వడ్డీ భారం తగ్గించుకోండి



## మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 13):జల్ పల్లి పురపాలక ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి, వడ్డీ భారం తగ్గించుకోవాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ ప్రజలకు సూచించారు.జల్ పల్లి పురపాలిక పరిధిలో మొత్తం 24 కోట్ల76 లక్షల ఇంటి పన్ను బకాయిలు ఉండగా, అందులో 27% అంటే 6 కోట్ల 89 లక్షలు వసూలు అయ్యాయని ఇంకా 73% పన్నులు వసూలు కావాల్సి ఉందని తెలిపారు.సకాలంలో ఇంటి పన్నులు చెల్లిస్తే వడ్డీ భారం నుండి జల్ పల్లి ప్రజలు విముక్తి పొందుతారన్నారు. ఈనెల 31 వరకు ఇంటి పన్నులు చెల్లించి, మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు. 100% పన్నులు వసూలు చేసే విధంగా మున్సిపల్ అధికారులు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని, మిగిలిన రోజులలో పూర్తిస్థాయి పన్నులు వసూలు చేసే బాధ్యత వారిపై ఉందన్నారు. అలాగే ప్రతి వార్డులోను మున్సిపల్ అధికారులు, బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉన్నారని, ఎక్కువ మొత్తంలో బకాయిలు ఉన్న వారికి నోటీసులు అందించడం జరుగుతుందని, కాబట్టి జల్ పల్లి పురపాలక ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.

# బీజేఎంసీలో రోడ్ల విస్తరణకు చొరవ : కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 13): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రోడ్లను మరింత విస్తృతం చేసి ప్రయాణికులకు సౌకర్యకరమైన ప్రయాణ అనుభూతిని కల్పించడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలో 100 ఫీట్ల రోడ్ల విస్తరణలో భాగంగా ఆయా ప్రాంతాలను సందర్శించారు. అందులో భాగంగా ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు నుంచి కిస్మత్‌పూర్ బండ్లగూడ జాగీర్ హెచ్‌పీ పెట్రోల్ పంపు జంక్షన్ వరకు 5.5 కిలోమీటర్లకు గాను రూ.66 కోట్లు, వివేకానంద విగ్రహం నుంచి మున్సిపల్ కార్యాలయం, ఎక్సైజ్ అకాడమీ వరకు 2.05 కిలోమీటర్లకు గాను రూ.24 కోట్లు, దర్గా ఖలీజ్ ఖాన్ వై జంక్షన్ నుంచి ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వరకు 0.85 కిలోమీటర్లకు గాను రూ.11 కోట్లతో ఈ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మొత్తం రూ.101 కోట్లతో హెచ్‌ఆర్‌డీసీఎల్ సంస్థ చేపట్టనున్న రోడ్లు జాయింట్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా ఈ పరిశీలన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈ శ్రీనివాస్, ఈఈ మహబూబ్ మియా, కిషోర్‌బాబు, అరవింద్, తులసి కృష్ణ, రాజ్ కుమార్, వాణి పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన స్టేషనరీ అందజేత

- జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాదాపు 250 మందికి పరీక్ష స్టేషనర్లీ పంపిణీ
- ఎంఎంసి మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 13): ఈనెల 21వ తారీఖున జరుగనున్న పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న చల్లా లింగారెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులకు సుమారు 250 మందికి పరీక్షకు సంబంధించిన స్టేషనర్లీ మీర్పేట్ 16 డివిజన్ మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం ఎం సి మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు, శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజీ చైర్మన్ సిద్దాల లార్డ్స్ బీరప్ప, లయన్స్ క్లబ్ చైర్మన్ సురసాని సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం ఎంతో హర్షించ దగ్గ విషయమని అన్నారు. లార్డ్స్ బీరప్ప మాట్లాడుతూ... స్కూళ్లలో టాప్ టెన్ విద్యార్థులకు ఉచిత కళాశాల విద్యను అందిస్తానని, విద్యార్థుల్లో టాప్ లో వచ్చిన ముగ్గురికి ఆర్థికంగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ నాయకులు ధనలక్ష్మి రాజ్ కుమార్, మాధురి సురేఖ రమేష్, సిద్దాల పద్మ అంజయ్య, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దయానంద్ ముదిరాజ్, బలరామ్, సాలయ్య, కాలనీవాసులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా అన్యువల్ డే వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 13): త్రివేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో మణికొండలోని సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్లో అన్యువల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఆటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సినీ ఇండస్ట్రీకి చెందిన వాసు ఇంటూరి, పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ఏసీఆర్‌ఓ నరేష్, పాఠశాల ప్రిన్సిపల్ క్రాంతి, కృష్ణారెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ ఇద్దరికీ తీవ్ర గాయాలు

## -ఆర్టీసీ డ్రైవర్ మొగిలిగిద్ద సుధాకర్ మృతి



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 13 ) :షాబాద్ మండల కేంద్రంలోని బోడంపహాడ్ స్టేజి వద్ద రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు అయిన సంఘటన షాబాద్ పోలీసేస్టేషన్లో పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... షాబాద్ మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామానికి చెందిన మొగిలిగిద్ద సుధాకర్, కొత్తపల్లి బాలయ్య ఇద్దరు కలిసి బైక్పై ఇంటికి వస్తుండంగా అదే గ్రామానికి చెందిన తిమ్మక్క రజనీకాంత్ బైక్పై పొలానికి వెళుతుండగా అంతారం రైతు వేధిక సమీపంలో రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో మొగిలిగిద్ద సుధాకర్. రజనీకాంత్ ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి విరిని షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మొగిలిగిద్ద సుధాకర్ మృతి చెందాడు. మృతుడు పరిగి డీపో అర్టీసీ డ్రైవర్గా పనిచేస్తున్నాడు. బాలయ్య స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

# ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి





**మొదటిపేజీ తరువాయి...** తదితర వాటిని కల్పిస్తున్నారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల అమలు కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి తాసిల్దార్ సురేందర్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, ఉప తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడు మహిపాల్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్యకేసులో న్యాయం గెలిచింది

- నల్గొండ జిల్లా కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
- డిబీఎస్‌యు రాష్ట్ర ప్రధానకార్యదర్శి గండు నర్సింహ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 13): నల్గొండ జిల్లాలో జరిగిన ప్రణయ్ హత్యకేసులో న్యాయం గెలిచిందని, జిల్లా కోర్టు తీర్పును సావగతిస్తున్నామనిదళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గండు నర్సింహ తెలిపారు. గురువారం ప్రణః హత్య కేసు వాదించిన ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నర్సింహను తన కార్యాలయంలో సన్మానించారు. 2018 సంవత్సరంలో కులాంతర వివాహం చేసున్నందుకు 1 కోటి రూపాయల సుపారి ఇచ్చి దళితుడైన పెరుమాండ్ల ప్రణయ్ హత్య చేయించారని తెలిపారు.కులదురాహంకారంతో హత్య చేసిన వారికి కోర్టు తగిన తీర్పు వెల్లిడించిదని దీనితో కుల దురాహంకారులకు కనువిప్పు కలిగాలని అన్నారు. న్యాయవాది నర్సింహకు, ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జోగు రమేష్, దాసరి శ్రీనివాస్, శివలింగం, తిరుపతి, స్వరూప,ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 13):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీ బిజెపి నాయకులు షేర్ సింగ్ యోగి చేవెళ్ల బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీని కలిసిన నాయకులు శ్రీరామ కాలనీ 17వ వార్డులో నెలకొన్న సమస్యలను వివరించారు. 17వ వార్డులో డ్రైనేజీ, రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ, శ్రీరామ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అలాగే శ్రీరామ కాలనీలో త్వరలోనే పర్యటించి, అక్కడి ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# రంగుల కేళీ....

## - ముగిసిన కామాదాహనం - నేడే హెూలీ


మేడ్చల్ పట్టణంలోని జయశంకర్ చౌరస్తా వద్ద కామదహనం చేస్తున్న దృశ్యం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 13) :** ప్రతి సంవత్సరం చైత్ర మాసంలోని కృష్ణ పక్ష ప్రతిపాద తిథి నాడు హెూలీ పండుగను జరుపుకుంటారు. ఈ సారి హెూలీ పండుగ 14న శుక్రవారం జరుపుకుంటారు. రుతు ఆగ వం నానికి సంకేతం. రాలే ఆకులు రాలుతూ ఉంటే, వచ్చే ఆకులు వస్తూ వుంటాయి. పాత కోరికలు మరుగున పడుతూ ఉంటే కొత్త కోరికలు చిగురులు తొడుగుతూ ఉంటాయన్నమాట.. అందుకు ప్రతీకగా జరుపుకునే పండగే హెూలీ. మనిషి జీవితం రాగరంజితంగా, సప్తవర్ణ శోభితంగా ఉండాలన్నది సందేశం. లోకకల్యాణం కోసం దేవతల కోరిక మేరకు, తన స్నేహితుడైన వసంతుడిని వెంటబెట్టుకుని వెళ్లి, తపోదీక్షలో మునిగి ఉన్న పరమేశ్వరునిపై విరిబాణాలను సంధించి ఆయన మనస్సును చలింపజేసేందుకు ప్రయత్నిస్తాడు మన్మథుడు. తపోభంగం కావడంతో శివుడు తన మూడోకన్ను తెరిచి మన్మథుణ్ణి మసి చేస్తాడు. అయితే మన్మథుడి భార్య రతీదేవి పార్వతీ దేవికి భక్తురాలు కావడంతో, సుమంగళిగా ఉండాలన్న వరాన్ని అనుగ్రహిం చింది పార్వతి ఆమెకు. ఆ వరభంగం కాకుండా ఉండేందు కు, మన్మథుణ్ణి తిరిగి బతికిస్తాడు పరమేశ్వరుడు. అయితే, అతను రతీదేవికి తప్ప మరెవరికీ తన రూపంలో కనిపించ డు. రూపం కోల్పోయిన మన్మథుడు ఆనాటి నుంచి మనుషుల మనస్సులలో దాగి ఉండి, తన బాణాల ద్వారా వారి అసలు పని నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఇక్కడ మన్మథుడు అంటే మనస్సును మథించేవాడని అర్థం. మనిషిలో దాగి ఉన్న కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే ఆరు అంతఃశత్రువులు మనస్సును మథిస్తాయి. వాటినే అరిషడ్వర్గాలు అంటారు. మనిషిని పతనం చేసే ఈ ఆరు గుణాలనూ అదుపులో ఉంచుకోవాలని చెప్పేందుకే పరమేశ్వరుడు కాముడిని భస్మం చేశాడు. ఈ సంఘటనను దృష్టిలో పెట్టుకునేందుకే, ఈశ్వరుడు కాముణ్ణి భస్మం చేసిన రోజైన ఫాల్గుణ శుద్ధపూర్ణిమకు ముందు రోజు, గ్రామాలలో కామ దేవుని ప్రతిమను తయారు చేసి, ఊరేగింపుగా తీసుకెళతారు. యువకులంతా కలిసి కామదహనం చేస్తారు. ఫాల్గుణ పూర్ణిమ నాడు పెళ్లికాని యువతీ యువకులు ఒకచోట చేరి, వసంతం కలిపిన నీటిని ఒకరిపై ఒకరు చల్లుకుంటారు. దీనిద్వారా వారికి గల పరస్పర ప్రేమను బహిరంగంగా వ్యక్తం చేసుకుంటారు. పెద్దలు వారి ప్రేమను ఆమోదిస్తారు.

**రాధాకృష్ణుల రంగుల కేళీ :**
రాధాకృష్ణులు ఓరోజున ఒకరి చేతులు ఒకరు పట్టుకుని వనవిహారం చేస్తుండగా రాధ చేతిపక్కన ఉన్న తన చేయి నల్లగా ఉండటం చూసి దిగులు పడ్డాడట కృష్ణుడు. అప్పుడు యశోదమ్మ నాయనా ! రాధమ్మ అసలు రంగు తెలియకుండా నువ్వు ఆమెపై రంగులు కలిపిన నీళ్లు పోయి – అని సలహా ఇచ్చిందట. దాంతో నల్లనయ్య రాధమీద రంగునీళ్లు పోశాడట. ఈ హఠాత్పరిణామానికి విస్తుపోయిన రాధ తను కూడా కృష్ణుని మీద రంగులు కలిపిన నీరు చిలకరిస్తూ కృష్ణునికి అందకుండా బయటకు పరుగులు తీసిందట. ఇలా రాధాకృష్ణులిద్దరూ ఒకరి మీద ఒకరు రంగునీ ళ్లు పోసుకోవడం చూసిన పురజనులు... ఆనందోత్సాహాలతో ఆనాడు రంగుల పండుగ చేసుకున్నారట. నాటినుంచి ప్రతి ఫాల్గుణ పున్నమినాడు ప్రజలందరూ ఒకరినొకరు రంగులతో ముంచెత్తుకోవడం, పెద్ద ఎత్తున పండుగలా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.

**హెూలిక పేరు మీద హెూలీ :**
హిరణ్యకశిపునికి హెూలిక అనే సోదరి ఉండేదట. ఆమెకు అనేక దుష్టశక్తులతో పాటు మంటలలో దూకినా కాలిపోని వరం ఉంది. హెూలిక చాలా దుష్టురాలు, దుర్మార్గురాలు. పసిపిల్లలను ఎత్తుకుపోయేది. తన కుమారుడయిన ప్రహ్లాదుడు హరినామస్మరణ మానకపోయేసరికి హెూలిక తన మేనల్లుడైన ప్రహ్లాదుణ్ణి ఒడిలో కూర్చోబెట్టుకుని అగ్నిలో దూకిందట. అయితే, హెూలిక మాడిపోగా, ప్రహ్లాదుడు సురక్షితంగా బయట పడ్డాడు. దుష్టరాక్షసి పీడ వదిలిందన్న సంతోషంతో ప్రజలంతా ఆనందంతో ఒకరిపై ఒకరు రంగునీళ్లు చిమ్ముకుంటూ ఉత్సవం చేసుకున్నారట. హెూలిక అనే రాక్షసి పేరు మీదుగా హెూలీ – అనే పేరు వచ్చిందట. ఇవే కాకుండా హెూలీ పండుగను వసంత రుతువు వస్తోందనడానికి సంకేతంగా భావిస్తారు. వసంతకాలం అంటే చెట్లు చిగిర్చి పూలు పూసే కాలం కదా ! అంటే మనలోని దుర్గుణాలనే ఎండుటాకులను రాల్చేసి, వాటి స్థానంలో ఉల్లాసం, ఉత్సాహం అనే సుగుణాలతో కూడిన లేలేత ఆకులను చిగురింపచేసుకోవాలి. ఈ రోజున ఏం చేస్తే మంచిదంటే... మహాలక్ష్మి ఫాల్గుణ పూర్ణిమ నాడే పాలకడలి నుంచి ఆవిర్భవించిందని, అందుకే ఈ వేళ లక్ష్మీ అమ్మవారిని ఆరాధిస్తే సకల సంపదలూ చేకూరతాయని పురాణోక్తి. ఈ రోజున బాలకృష్ణుని ఊయలలో వేసి ఊపుతారు. అందుకే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో డోలోత్సవంగా జరుపుకుంటారు. అయ్యప్ప పందల రాజుకు కనపడింది ఫాల్గుణ శుద్ధ పూర్ణిమనాడేనని, కనుక ఈ వేళ అయ్యప్పకు పూజలు చేస్తే మంచిదని విశ్వాసం. అలాగే ఈ వేళ రతీమన్మథులను పూజించడమూ మంచిదే. అదేవిధంగా పిల్లలకు ప్రాణహాని తలపెట్టే ధుంఢి అనే రాక్షసి పీడను వదిలించుకునేందుకు పరమేశ్వరుని ప్రసన్నం చేసుకోవాలి.



**హెూలీ పండుగకు సంబంధించి పలు కథలు ప్రచారంలో ఉన్నాయి :**
హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని నిప్పుల్లో పడేసి కాల్చాలనుకోవడం అందుకు ప్రహ్లాదుని అత్త హెూళిక పూనుకోవడం ప్రహ్లాదునితో బాటు అగ్నిలో దూకడం కథ అందరికీ తెలిసిందే. అయితే ఆమె కూడా పునీతురాలైంది కనుక హెూలీ రోజు ఉదయాన్నే అగ్నిని రగిల్చి ఆమెను ఆవాహన చేయడం, హెూళికాయైనమః అని స్మరించే ఆచారం వచ్చిందని అంటారు. మరో పక్క హెూళిక మరణించిన తిథి ఇదే అయినందున ఈ రోజు హెూలీ పండగ చేసుకుంటారని అంటారు. ఈ మంటనే చెడుపై మంచి విజయంగా కొందరు అభివర్ణిస్తారు. హెూళిక చెడుకు సంకేతమని అగ్నిజ్వానాగ్ని అని వారి భావన. ఉత్తర భారతంలో కృష్ణుడు పెరిగిన ప్రదేశంగా భావించే వ్రజభూమిలో మరో కథ ప్రచారంలో ఉంది. కృష్ణుడు నల్లగా ఉండడం, రాధ ఇతరులు తెల్లగా ఉండడం చూసి వారిని ఈ ఒక్క రోజు రంగులుల పూసుకుని నల్లగా మారాలని కోరాడని భావిస్తారు. ఈ రంగులు, రంగు నీరు చల్లుకోవడంతో బాటు నృత్యగానాదులతో ఊరేగింపులు నిర్వహించడం, దీనిలో పానీయాలు అందించడం కూడా జరుగుతుంటుంది. కొన్ని ప్రాంతాల్లో భంగు కలిపిన పానీయాలు తాగి మైమరచిపోతుంటారు. హిందువుల ప్రాచీన పండగ అయిన హెూలీని దక్షిణాసియాలోని చాలా ప్రాంతాల్లో హిందుయేతరులు సరదా పండగగా కూడా చేసుకుంటూంటారు.

# మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### ● కలెక్టర్ గౌతం పోట్రూ...

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13)ః** జిల్లాలోని మునిసిపల్ కార్పొరేషన్‌ల పరిధిలో ఎల్ఆర్ఎస్ (లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) ప్రక్రియను వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వార్డు ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించి, ఫీల్డ్ ఇన్స్పెక్షన్ విధానాన్ని పరిశీలించారు. మొబైల్ యాప్ ద్వారా అప్లికేషన్ నంబర్, పేరు, మొబైల్ నంబర్ ఆధారంగా ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి, రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ కాపీలు అందించాలన్నారు.

**31లోగా రుసుము చెల్లింపుపై 25% రాయితీ :**
ఈ నెల 31లోగా రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీ లభిస్తుందని వార్డు ఆఫీసర్లు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ప్రమాద రహిత లే-అవుట్లకు కృషి: ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సాంకేతిక సమస్యలను అధిగమించి క్రమబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఆస్తిపన్ను వసూళ్లకు చర్యలు :** ఈ ఆర్థిక సంవత్సరంలో ఆస్తిపన్ను వసూళ్లను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించాలని కలెక్టర్ గౌతం కోరారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి కార్పొరేషన్ పరిధిలో యూనిఫాం టాక్స్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.



**ప్రభుత్వ స్థలాలకు రక్షణ :** ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ షబ్బీర్ అలీ, బాచుపల్లి తహశీల్దార్ ఫూల్ సింగ్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దోమ మండల పరిధిలోని, దోర్నాలపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ వెంకన్న పొలం దగ్గర రెండు లేగ దూడలకి ఆవు జన్మనిచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.
**దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 13)ః**

# షామీర్‌పేట్ ఎంఈఓగా ఆర్. కమలాకర్



షామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 13)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షామీర్‌పేట్ మండల విద్యాధికారి (ఎంఈఓ - ఎఫ్ఏసీ)గా బొమరాశిపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. కమలాకర్ బాధ్యతలు స్వీకరించారు. పాఠశాల విద్యా సంచాలకుల ఉత్తర్వుల మేరకు, ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న తూమ్కుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఐ. వసంతకుమారి పదవీ విరమణ నేపథ్యంలో ఈ తాత్కాలిక నియామకం జరిగింది. విద్యా విభాగ పనితీరు మెరుగుపరిచే లక్ష్యంతో, పాఠశాలల పర్యవేక్షణను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఈ నియామకం చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలు సమయపాలన పాటించండి

## ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు,మేజర్ న్యూస్ (మార్చి 13)ః ఆమనగల్లు మండలంలోని 13 గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీలు సమయపాలన పాటించి.పనులను వేగవంతం చేసి కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆమనగల్ ఎంపీడీవో కుసుమ మాధురి సూచించారు. గురువారం మండలంలోని రామునుంతల గ్రామపంచాయతీ పెద్ద తండాలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో 37 పనులకు గాను 1022 మంది ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత వేసవి కాలంలో కూలీల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఐదు నెలల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మార్చి 31 వరకు ఇంకుడు గుంతలు, పశువుల షెడ్డు నిర్మాణం కంపచెట్ల తొలగింపు తదితర పనులు చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా బోర్ వెల్ రీఛార్జ్ కు గాను రూ.36,300 రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ రూ ,32,500 నాడేప్ కంపోస్ట్ పీట్



రూ. 17,600 సోక్పిట్స్ రూ, 6,400 లు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్లు వారం రోజుల్లో పనులను పూర్తిచేస్తే ఈనెల 31వ తేదీలోపలే డబ్బులు అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో కోరారు. ఆమె వెంట ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ లాలు, గ్రామపంచాయతీ కార్యదర్శి బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు కృషి

## నారాయణ స్కూల్‌లో స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 13):విద్యార్థులకు విద్యతోపాటు వారి ప్రతిభను గుర్తించేలా నారాయణ స్కూల్ ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని స్కూల్ డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీం ద్రబాబు అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ నారాయణ స్కూల్ లో బుధవారం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు నారాయణ స్కూల్ ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు తరగతి గదిలో తాము నేర్చుకున్న విద్యను, ఉపాధ్యాయుల ప్రమేయం లేకుండా తల్లిదండ్రులకు వినిపించారు. వారి నైపుణ్యాన్ని గ్రహించిన పలువురు, చిన్నారులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, చిన్నారులలో ఉన్న భయం, బిడియం తొలగించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రవికుమార్, ఆర్ అండ్ డి మీనా, కోఆర్డినేటర్ ప్రియాంక, ఏడి హరిబాబు, వైస్ ప్రిన్సిపల్ స్నేహ, హరిత, ఈ కిడ్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 13): మొట్ట మొదటి తెలుగు కవయిత్రి మొల్లమాంబ 585 జయంతి వేడుకలు కందుకూరులో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గురువారం కుమ్మర (శాలివాహన) సంఘం మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి రవి అధ్యక్షతన జయంతి కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు బాలయ్య, జాపాల సుధాకర్, కాసుల సురేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని మొల్ల విగ్రహానికి పూలమాలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... నాడు అభ్యుదయ భావాలు కలిగిన మాతృమూర్తి ,స్త్రీకి విద్య అవసరం లేదన్న నాడు తన కలంతో విజయ నగర సామ్రాజ్యానికి చెందిన ప్రముఖ కవులు, ఆస్థాన పండితుల సమక్షంలో సంస్కృతంలో ఉన్న వాల్మికి రామాయణాన్ని తెలుగులో సరళంగా అనువాదం చేసి ప్రశంసలు పొందిందని పేర్కొన్నారు. రవి మాట్లాడుతూ... మొల్లమాంబ 15 వ శతాబ్దంలో సంస్కృత రామాయణాన్ని తెలుగులోని అనువదించి ఐదురోజుల్లోనే అందరికి అర్థమయ్యే విధంగా సరళంగా రాసారని అన్నారు.కుమ్మర కుటుంబంలో జన్మించి విజయనగర సామ్రాజ్య స్థాపకులు శ్రీ కృష్ణదేవరాయ కాలం 16 వ శతాబ్దంలో గొప్ప కీర్తి సంపాధించిన మహనీయురాలు మాతృశ్రీ మొల్లమాంబ అని గుర్తు చేశారు. కుమ్మరులు సంఘటితంగా విద్య, ఆర్థిక, సమాజిక, రాజకీయ రంగాలలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మహేశ్వరం మండల అధ్యక్షుడు ఆలూరి జంగయ్య, మహిళా అధ్యక్షురాలు జయమ్మ, మాజీ సర్పంచ్ కాసుల సురేష్, ఉపాధ్యక్షులు కుమ్మరి సురేష్, మండల శాలివాహన యూత్ ప్రెసిడెంట్ ఎగిరిశెట్టి నరేష్, ఏ.జంగయ్య, ఏ.రాజు, ఎం.మధు, డి.సురేష్, ఎ.నర్సింహ, ఎం.లింగమయ్య, డి.అంజయ్య, కె.ఈశ్వర్, మహేశ్వరం, కందుకూరు మండలాల శాలివాహన సభ్యులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి

## ఏబీవీపీ నగర కార్యదర్శి రాజేష్



మహేశ్వరం మేజర్ న్యూస్ మార్చి 13 తెలంగాణ ప్రభుత్వం 2025 విద్యా సంవత్సరానికి బడ్జెట్లో 15% నిధులు కేటాయించాలని ఏబీవీపీ నగర కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు .అఖిల భారత విద్యార్థి పరిషత్ మహేశ్వరం నగర శాఖ ఆధ్వర్యంలో మహేశ్వరం నగర్ తహసిల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తహసిల్దార్ కు కలిసి బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ మహేశ్వరం నగర కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ... విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని అలాగే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని, విశ్వవిద్యాలయాలకు బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాండ్ కేటాయించి,టీఏఫ్ ఆర్ సీ తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు యువత అందరము ఒకటై ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నగర కార్యకర్తలు సయీద్, శ్రీకాంత్, సాయి కార్తీక్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ హోలీ పండుగలో సహజ రంగులు వాడాలి

★పేదలకు రంగులు పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ అనిత దయాకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 13):హోలీ పండుగ వేడుకల్లో ప్రతి ఒక్కరు కెమికల్స్ తో తయారు చేసినవి కాకుండా సహజ సిద్ధమైన రంగులు వాడాలని సరూర్నగర్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితా దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సరూర్నగర్ మహిళా అవేర్నెస్ రిసోర్స్ సొసైటీ మార్స్ ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా చేపట్టిన సహజ సిద్ధమైన రంగుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ అనితా దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిరుపేద చిన్నారులకు మహిళలకు ఉచితంగా సహజ రంగులను పంపిణీ చేశారు. అనంతరం అనితా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... హోలీ పండుగ పేదల జీవితాలలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి సమస్యలు ఇబ్బందులు ఉంటాయని వాటి నుంచి దూరం కావడానికి ఇలాంటి పండుగలు చేసుకుంటూ జీవితాలను అందంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఉచితంగా రంగులు అందిస్తున్న మర్స్ కు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షులుగా కిషన్‌సింగ్ నాయక్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 13): మాడ్గుల మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులుగా మండల పరిధిలోని పల్లుగుతాండకు చెందిన మేరావత్ కిషన్‌సింగ్ నాయక్ నియమితులయ్యారు. ఈమేరకు కాంగ్రెస్ ఎస్‌టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు, ట్రైకర్ చైర్మన్ బెల్లయ్యనాయక్, కాంగ్రెస్ ఎస్టీసెల్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు లింగంనాయక్‌లచే జారీచేయబడ్డ నియామకపత్రాన్ని గురువారం టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్, అన్నెబోయిన్‌పల్లి మాజీ సర్పంచ్ ఆమనగంటి రాంరెడ్డి, వివిధ తాండల నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా అందజేసినట్లు కిషన్‌సింగ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా తనకు కాంగ్రెస్ ఎస్టీసెల్ మండలాధ్యక్షులుగా అవకాశం దక్కడం పట్ల ఎమ్మెల్యే కసిరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలు శాలువాలతో సత్కరించి అభినందించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లుగుతాండ నాయకులు లచ్చిరాంనాయక్, జంగవాల్యతాండ నాయకులు రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారని కిషన్‌సింగ్ నాయక్ వివరించారు.

# ఉద్యోగులకు బదిలీ తప్పనిసరి...

● అధికారులు విధి నిర్వహణలో బాధ్యత కలిగి ఉండాలి ● ఎంపీడీవో విశ్వ ప్రసాద్ ● బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులకు ఘన సన్మానం



తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 13):ప్రభుత్వ శాఖలో పనిచేసే ఉద్యోగులందరికి బదిలీ తప్పనిసరని తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్ చెప్పారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తాండూరు మండల పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో గుర్తు చేశారు. తాండూరు మండల పరిషత్ లో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వెళ్లడంతో ఎంపీడీవో విశ్వప్రసాద్ సమక్షంలో సన్మానించి అభినందించారు. వికారాబాద్ నియోజకవర్గం మర్పల్లి మండల పరిషత్ లో విధులు నిర్వహించిన సుశీల్ కుమార్ తాండూరు ఎంపీవో గా బదిలీపై వచ్చిన సందర్భంగా తాండూర్ మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించి శుభకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... ఉద్యోగంలో స్థిరంగా ఒకే స్థానంలో విధులు నిర్వహించే అవకాశం ఎవరికీ కూడా లేదని చెప్పారు. బదిలీపై వెళ్లిన స్థానంలో బాధ్యతగా విధులు నిర్వహిస్తే అంతకంటే గొప్ప అవకాశం మరేదిలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పంచాయతీ కార్యదర్శులు పట్వారి ఆనంద్ రావ్, ఇస్మాయిల్, రాములు, పక్రోజి, వీరప్ప, బాలకృష్ణ,భవాని,అంబిక, శ్రావణి,సరితా , శివాని తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ అభివృద్ధికి సమిష్టి కృషి చేద్దాం.....

● మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 13):వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం సమిష్టి కృషి చేద్దామని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఏఎంసీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పలు ఆంశాలపై సభ్యులతో చర్చించారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై తీర్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా వ్యాపారులు రైతుల ధాన్యం క్రయవిక్రయాలు జరిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక వ్యాపారి పొంది ఉండాలని చెప్పారు. ఎమ్మెల్యే సహకారంతో రాష్ట్రంలోనే ఉత్తమ మార్కెట్ కమిటీగా తీర్చిదిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, మార్కెట్ కార్యదర్శి విజయ్ కిషోర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రాంచంద్రయ్య, భరత్ కుమార్ రెడ్డి, రాంచంద్రయ్య, బుగ్గమ్మ, వెంకటయ్య, నిల్య నాయక్, టూక్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా హోలీ పండుగ సంబరాలు...



హోలీ పండుగ సంబరాలు చేసుకుంటున్న చెల్లపూర్ విద్యార్థులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 13):
కుల్కచర్ల మండల పరిధిలోని చేల్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మండల కేంద్రంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తుగా హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన రంగులతో హోలీ పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో చేల్లాపూర్ ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్, ఉపాధ్యాయులు దస్తయ్య, శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్ రెడ్డి, అర్చన, సుప్రియ తదితరులు ఉన్నారు.




కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సంబరాలు చేసుకుంటున్న విద్యార్థులు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

● విద్యార్థులే- ఉపాధ్యాయులైన వేళ



పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 13): చదువుతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని ప్రధానోపాధ్యాయులు మధు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కడుమూరు గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్‌గా బిందు,డిఇఓగా ఆకాంక్ష, ఎంఈఓగా మనోహర్, హెచ్‌ఎంగా ఫరన్, పిటిగా పృథ్వి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా అవంతిక, వీణ,మాధురి, సంజయ్,దీక్షిత, హర్షవర్ధన్,అర్చన, రిత్విక లు ఒకరోజు ఉపాధ్యాయులుగా చక్కటి అభినయాన్ని కనబరిచినట్లు తెలిపారు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఇక్కడి నుంచే బాటలు వేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తారని తెలిపారు. గణిత శాస్త్రవేత్త రామానుజన్,అబ్దుల్ కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మీరు కన్న కలలు నెరవేరాలంటే నిరంతర కృషి ఎంతో అవసరమని తెలిపారు. సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగిన ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో మెలిగినప్పుడే సమాజం గర్వించే స్థాయిలో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోసెస్ మేడిపల్లి హెచ్‌ఎం శ్రీకాంత్, విటల్, అనూష, హరీష్ బాబు, మురళి, అనిల్, గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు చేపడతాం...

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వెల్లడి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13):బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు చేపడతామని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. గురువారం ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఫారం 6, 7, 8 పెండింగ్, రాజకీయ పార్టీల సమావేశాలు, బూతు స్థాయి ఏజెంట్ నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మార్చి 19 లోగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఫారం 6, 7, 8 పెండింగ్ లను మార్చి 21లోపు పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేహమత్ అలీ లు పాల్గొన్నారు.

## శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు...



విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 13):శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు గురువారం నిర్వహించిన క్విజ్ కాంపిటీషన్‌లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచడం జరిగింది. ఈ కాంపిటేషన్‌లో ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని క్విజ్ కాంపిటీషన్ విజయవంతం చేశారు. ఈ కాంపిటీషన్‌లో ఎంపీపీఎస్ అనంతసాగర్ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతులు గెలుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మతుల్లా, పాఠశాల ఇన్ చార్జి,ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు, శిక్షణ ఫౌండేషన్ మండల సీనియర్ మెంటర్ చిరంజీవి,నవీన్ కుమార్,యాదగిరి,శ్రీశైలం,ఎస్. భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహ భావంతో మెలగాలి

● మొమిన్‌పేట్ నూతన సీఐ జి.వెంకట్

● మర్పల్లి పిఎస్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సీఐ జి.వెంకట్




పిఎస్‌లో అధికారులతో మాట్లాడుతున్న సీఐ వెంకట్.

మర్పల్లి,మేజర్‌న్యూస్ (మార్చి 13):పోలీసులు ప్రజలతో స్నేహ భావంతో మెలగాలనీ పోలీసులు అంటే ప్రజలకు ఒక నమ్మకం కలుగాలనీ మోమిన్‌పేట్ నూతన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ (సీఐ) జి.వెంకట్ తెలిపారు. మర్పల్లి మండలం కేంద్రంలోని కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఆయన మర్పల్లి ఎస్ఐ వి.సురేష్ తో కలిసి తనిఖీ చేశారు. అనంతరం ఆయన మర్పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను,రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... పోలీసులు ప్రజలతో ప్రేమగా మెలగాలనీ సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. అదే విధంగా పిఎస్‌లో ఎలాంటి కేసులు పెండి ంగ్‌లో ఉంచరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలి

**▶▶ సిడిఎం ఏ కమిషనర్ డైరెక్ట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మేడంకు విజ్ఞప్తి ▶▶ భారతీయ జనతా పార్టీ మీర్పేట్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్**



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 13): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీగా పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని బిజెపి నేతలు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ( సి డి ఎం ఏ ) మేడమ్ కు మీర్పేట్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... అతి సమీపంలో ఉన్న బడంగ్పేట్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి లో లేని పన్నులు మీర్పేట్ కార్పొరేషన్లో అధికంగా పన్నులు విధించడం ఎంతవరకు న్యాయమని యావత్ మీర్పేట్ ప్రజలు తరపున బిజెపి నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ ప్రజల కోరిక మేరకు పెంచిన ఇంటి పన్నులు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ పెంచిన ఇంటి పన్నులను తగ్గించేంతవరకు ప్రజల పక్షాన మీర్పేట్ మునిసిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇట్టి విషయంపై సి. డి .ఎం. ఏ మేడం సానుకూలంగా స్పందించి దీనిపై విచారణ జరిపిస్తానని హామీ ఇచ్చినట్లు బిక్షపతి చారి తులసి ముఖేష్ యాదవ్ పత్రికలకు ఒక ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ఎస్సీ మోర్చా నాయకులు స్థూల ప్రభాకర్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ తిరుపతి రెడ్డి, మీర్పేట్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు బచ్చన మోని కాశిరామ్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బిజెపి మండలాధ్యక్షుడి తోడ్పాటు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 13): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన పోలె అలివేలు తగకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల 6న మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న భారతీయ జనతాపార్టీ మాడ్గుల మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్ గురువారం ఉపాధిహామి పథకం క్షేత్రసహాయకుడు జగన్, స్థానిక నాయకులు, గ్రామస్థులతో కలిసి మృతురాలి కుటుంబీకులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. మృతురాలి కుటుంబీకులను పరామర్శించినవారిలో నాయకులు , గ్రామస్థులు పోలె శివ, భాస్కర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# చౌదరి గూడెం లోని దక్షా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా యానివర్స్ డే





జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్:(మార్చి.13): మండలకేంద్రంలో గురువారము నాడు దా క్ష పాఠశాల లో యనివర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ పాఠశాల ప్రారంభము 2020 లో ఐదు మంది ఉపధ్యాయు ల తో ప్రారంభమై ఇంది. ఈ ప్పుడు 45 మంది ఉపాధ్యా యు లతో 900 ల మంది విద్యార్థులు ఉన్నారు. ఈ యనివార్స్ డే కార్యక్రమాలు స్థానిక వి యన్ గార్డియన్ లో జరిపారు. ఈ కార్యక్ర మానికి విద్యార్థు లు. వారితల్లితండ్రులు, పాఠశాల కరస్పాండెంట్ గూడ రమేశ్, ప్రిన్సిపాల్ విశ్వనాథం, లు విద్యార్థుల చే నాట్యాలు ఎంతో సంతో షన్ని. ప్రేక్షులను ఆ కట్టుకుంది. అయాగ్రామల విద్యార్థుల తల్లదండ్రులు ఆనందము వ్యక్తపరిచారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థ లు ఎంతో క్రమశిక్షణ తో కలిగి ఉ న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లు గా పాల్గొన్న వివిధ పార్టల నాయకులు పాల్గొన్నారు. బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్ మాట్లాడుతూ ఈ నియోజక వర్గం లో కూడా విద్యార్థులకు మంచి చదువు చెప్పరు. ఇక్కడ ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు మంచిగా చదువు చెప్పుచున్నారు అని కొనియాడారు. ఈ పాఠశాలలో చదివిన ఓ క విద్యార్థి ఇంటర్నేషనల్ లో సెలక్షను అయింది వచ్చే సంవత్సరం ఈ పాఠశాల నుండి కనీసము 50 మంది విద్యార్థులు సెలక్షన్లు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో మండల బి జే పి అధ్యక్షుడు గడ్డమిది రాజు. సింగిల్ విండో వైస్ చైర్మన్ పడకంటీ వెంకటేష్, వివిధ గ్రామాల పెద్దలు పాలుగొన్నరు.

## పల్లెతాండ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 13): మాడ్గుల మండలం పల్లెతాండ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. శశికళ ఆధ్వర్యంలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వపరిపాలనలో భాగంగా పాఠశాల చిన్నారి బాలబాలికలే అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణిగా వి. ఇషిక, ప్రధానోపాధ్యాయులుగా బి. సురేష్, ఉపాధ్యాయులుగా వి. శశి, వి, హారిక, వి. అక్షిత, ఇ. అభిరామ్‌లు వ్యవహరించారు. సాయంత్రం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి మండల విద్యాధికారి సర్ధార్‌నాయక్ ముఖ్య అతిధిగా హాజరై ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధన చేసిన చిన్నారి బాలబాలికలను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు జి. వనజ, నిర్మాణ్ ఆర్గనైషన్ వాలీంటీర్ కె. రామకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విన్నవించిన కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 13): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్రను కాలనీవాసులు ఆర్.నాగేష్, అవినాష్‌లు కోరారు. ఈ మేరకు గురువారం వారు కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానంగా మూడు డ్రైనేజీ బ్లాక్‌లు, వాటర్ వాల్స్, నూతన రోడ్లు, డ్రైనేజీ టెండర్ ప్రక్రియ, వీధిదీపాల సమస్యలు, పారిశుద్ధ్యం, దోమల సమస్యలకు ఫాగింగ్, గేదెల సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వీటిని పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు కార్పొరేషన్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రత్నాకర్, విష్ణుమూర్తి, పి.శ్రీనివాసులు, శ్యాంసింగ్, నాగిరెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గుబ్బం పల్లి లో ఘనంగా స్వయం పాలన దినోత్చవం..



జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్.( మార్చి.13): మండల పరిధిలోని గుబ్బం పల్లి లో గురువారము నాడు స్థానిక పాఠశాల లో ఘనంగా స్వయం పాలన దినోత్సవము జరిపారు. విద్యార్థులు కలెక్టర్ గా బి. శ్రావణి, డి ఇ ఓ గా సి. గావుతమి, ఎం.%వ% ఈ ఓ గా పి. విష్ణువర్ధన్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా ఎన్. నక్షత్ర. పాఠశాల ప్రధనోపాధ్యాయులు వై. విఠల్ అద్వరియము లో స్వయం పాలన దినోత్సవము ఘనంగా జరిగింది.%వ%. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంస్కృ తి క కార్యక్రమాలు జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.%వ% ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎం. ఈ. ఓ. కిరణ్ కుమార్ రెడ్డి. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కె. సునీత. అమ్మ ఆదర్శ పాఠశాల చేర్మెన్ రమాదేవి. ఉపాధ్యాయులు సుగుణ. నిర్మల గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అర్కల కామేష్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 13): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన పురస్కరించుకొని జూబ్లీహిల్స్ లోని ఆమె స్వగృహంలో కలిసి పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు మీర్పేట్ కార్పోరేషన్ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవ దేవ కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వచ్చిన అభిమానులు యువకులు బి ఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ను ఆశీర్వదించారు. నా జన్మదినం రోజు నాన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కవిత కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 13)ః బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా కవిత నివాసం వద్ద మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులతో మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి ఆధ్వర్యంలో అందరు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైలార్‌దే వ్ నివాసి వికలాంగుడు అయిన నాయిని సందీప్‌రెడ్డికి వీల్‌చైర్ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం రూపారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు కవితక్క ఎన్నో జరుపుకొవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# బండవెల్కిచర్ల గ్రామ పంచాయతీని ఆకస్మిక తనిఖీ

## చేసిన మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్..



వివిధ పనులను పరిశీలిస్తున్న ఎంపీవో భాస్కర్ గౌడ్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 13):కుల్కచర్ల మండల పరిదిలోని బండవెల్కిచర్ల గ్రామ పంచాయతీని మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్ ఆకస్మికంగా సందర్శించి గ్రామపంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం నర్సరీని,కంపోస్టు షెడ్, మోరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిఓ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ నర్సరీలో ఉన్న మొక్కల్లో ఉన్న పిచ్చి కలుపు మొక్కలను తొలగించి, మొక్కలకు సమృద్ధిగా నీరు అందించి మొక్కల పెరుగుదలకు కృషి చేయాలన్నారు. తడి, పొడి చెత్తను వేరువేరుగా



కంపోస్ట్ షెడ్డులో వేయించాలన్నారు. మోరీలలో ఎక్కడ నిల్వ లేకుండా గ్రామపంచాయతీ సిబ్బంది చే ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చూడాలని సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా తగిన విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎక్కడైనా వాటర్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జహంగీర్ పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ





దౌల్తాబాద్ మేజర్ న్యూస్(మార్చి 13) మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యా ర్థులే ఉపాధ్యాయులుగా మరి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్ గా వినోద్, జిల్లా విద్యాశాఖ అధికారిగా ఆశ బేగం, తహసిల్దార్ గా నర్సమ్మ, ఎంఈఓ గా శివశంకర్ ప్రధానోపాధ్యాయులుగా మధు, పీఈటి గా వైష్ణవి, 15 మంది ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపన్యాసాలు ఇచ్చారు. మధ్యాహ్నం సమయంలో విద్యార్థులు వార్షికోత్సవంలో పాల్గొని కథలు, పాటలు, గేయాలు, నృత్యాలు, మిమిక్రీ , నాటికలు, కామెడీ సీన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యార్థులకు ఎంఈవో వెంకటస్వామి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రధానోపాధ్యాయులు శ్రీహరి రెడ్డి, హన్మంతు, రాజు, వివిధ పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు గౌడ్, ఉపాధ్యాయులు శానమ్మ, రేణుక, మొయినుద్దీన్, రమేష్, వెంకటేశం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గాజీపూర్ గ్రామంలో చెన్నకేశవ

# ఆలయ పునర్నిర్మాణానికి దాతల భారీ విరాళం...

● దాతలను సన్మానించిన గ్రామస్తులు


దాతలను సన్మానిస్తున్న గ్రామస్థులు.

పెద్దేముల్,మేజర్న్యూస్(మార్చి 13):పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలో 12 వ శతాబ్దం కాలం నాటి చెన్నకేశవ ఆలయ పునర్ నిర్మాణానికి దాతలు లక్ష్మారెడ్డి (డీసీసీబీ మాజీ చైర్మన్)1,50,000,మారేపల్లి వెంకట్ రెడ్డి 1,50,000 (శిఖర నిర్మాణం), వంకధార రాజేష్ లగిశెట్టి పవన్ (చెన్నకేశవ మెడికల్ హాల్ తాండూర్) ధ్వజస్తంభం విరాళం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు దాతలకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగణనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు తలారి వీరప్ప, ఈడిగి సాయిలు గౌడ్, లాల్ రెడ్డి,తడకల శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పి. శ్రీనివాస్ రెడ్డి, అవుసుల రవి, సంగమేశ్వర్, వడ్ల వీరు, నాగార్జున రెడ్డి, బిచ్చన్న,రాములు, రాంచేంద్రి, అంజి, వేంకటయ్య, రాంరెడ్డి, వేణు, సాయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.


గ్రామంలో నిర్మిస్తున్న ఆలయం.

# కొత్త చట్టం కాకుండా ప్రస్తుత విధానాన్ని కొనసాగించాలి

● మైనారిటీ హక్కుల పోరాట సమితి
రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మొహ్మద్ వసీమ్

కొడంగల్, మార్చి 13 (మేజర్న్యూస్): వక్ఫ్ బోర్డు బిల్లులో కొత్త చట్టం కాకుండా ప్రస్తుత విధానాన్ని కొనసాగించాలని మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మొహ్మద్ వసీమ్ అన్నారు. కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టడం ద్వారా ముస్లింలకు కలిగే ఆర్థిక, సాంస్కృతిక నష్టాలు మరింత తీవ్రతరం అవుతాయన్నారు. కొత్త చట్టం కాకుండా ప్రస్తుత విధానాన్ని కొనసాగించడంతో ముస్లింల హక్కుల పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. ప్రస్తుత విధానంలో మార్పులు లేకుండా, ముస్లింలకు ఇబ్బందులు కలగకుండా వారి ఆస్తి, సంపద, సంస్కృతికి దోహదపడుతుందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లుపై జరుగుతున్న పార్లమెంట్ చర్యలు, ముస్లింల ఆస్తి, సాంస్కృతిక, ఆర్థిక హక్కులను పరిరక్షించు కోవడంలో ప్రస్తుత విధానాన్ని కొనసాగించే అవసరాన్ని ప్రతిబింభిస్తున్నా యన్నారు. కొత్త చట్టం ప్రవేశపెట్టడంపై ఏర్పడి అన్చితి, నష్టాల పై వివిధ సామాజిక వర్గాలు తమ నిరసనను ప్రకటిస్తు న్నప్పటికీ, దీనిపై సమగ్ర, సమన్విత చర్యలు, నిర్ణయాలు తీసుకోవడం అత్యంత అవసరం అని నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయాలు, సామాజిక ఉద్యమాలు, న్యాయవాది, ప్రజా సంఘాల చర్యలు రాబోయే రోజుల్లో ముస్లింల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారన్నారు.


మొహ్మద్ వసీమ్, మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్న్యూస్(మార్చి 13) : పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న దాదాపు 64 మంది విద్యార్థులకు గురువారం శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, కంబాక్సులు, స్టేషనరి మెటీర్యలు ఫౌండర్ ఉదయ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రణాళిక బద్ధంగా చదువుకొని పది పరిక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ మనోజ్‌రెడ్డి, టీం సభ్యులు సంతోష్ రెడ్డి, సింహ, పవన్, సంతోష్, సంజు, విజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వీలీన గ్రామాల కార్మికులకు మున్సిపాలిటీ వేతనాలు ఇవ్వాలని కమిషనర్‌కు వినతి


కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్న్యూస్(మార్చి 13) : వీలిన గ్రామాలలోని పారిశుధ్య కార్మికులకు మున్సిపాలిటీ వేతనాలు ఇవ్వాలని సిఐటీయు జిల్లా నాయకులు చింతల యాదయ్య, సిఐటి మండల కార్యదర్శి ఎన్.సబితలు గురువారం పోచారం మున్సిపాలిటీ కమిషనర్ వీరారెడ్డిని కలసి వినతి పత్రం అంజేశారు. గత ఏడాది సెప్టెంబర్ 3న పోచారం మున్సిపలిటీలో పలు గ్రామాలను విలీనం చేసినప్పటికి నేటికి పారిశుధ్య కార్మికులకు గ్రామ పంచాయతీ వేతనాలు ఇస్తున్నారని, గత రెండు నెలలుగా ఈ వేతనాలు సహితం ఇవ్వడం లేదని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. విలీన గ్రామాల కార్మికులకు సబ్బులు, బట్టలు, చెప్పులు, కొబ్బరి నూనే ఇవ్వడం లేదని, వెంటనే కార్మికులకు మున్సిపాలిటీ చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్, పండగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు చలగొండ అరుణ, భిక్షపతి, జంగయ, కృష్ణ, కనకరాజు, లింగం, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



కొడంగల్, మార్చి 13 (మేజర్ న్యూస్): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులక పాఠాలు బోధించారు. స్వయం పరిపాలనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్ బహుమతులు అందించారు. అదే విధంగా బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యా యుడు రాజుతో పాటు మహిళలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌నాయక్, ఉపాధ్యాయు డు శివ, పాఠశాల చైర్ పర్సన్ లక్ష్మీబాయి, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, తండా వాసులు హన్మ్యనాయక్, రవినాయక్, రవీందర్‌నాయక్, వర్త్యానాయక్, వాల్యా నాయక్, లచ్చానాయక్, సంతోష్‌నాయక్, మోతిబాయి, మోనిబాయి పాల్గొన్నారు.

# సకాలంలో సీఎంఆర్ డెలివరి మిల్లర్స్‌పై కఠిన చర్యలు...

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి 13):సకాలంలో సీఎంఆర్ డెలివరి చేయనివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ హెచ్చరించారు.గురువారం ఆయన కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో రైస్ మిల్లర్ మరియు పౌరసరఫరాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఖరీఫ్ 2024-25 కు సంబంధించిన సీఎంఆర్ దాన్యంను వెంటనే ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించారు.సీఎంఆర్ డెలివరి చేయనివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ ధాన్యంను పక్కదారి పట్టించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తె



లిపారు.ఖరీఫ్ 2024-25 సీజన్ లో పాల్గొన్న మిల్లర్స్ అందరు వరిధాన్యంనకు తప్పనిసరిగా బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాల్సిందిగా ఆదేశాలు ఇస్తూ, బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని వారికి తదుపరి సీజన్ లో వరిధాన్యం అలాట్ మెంట్ చేయబడదని తెలిపారు.ఈ సమావేశంలో పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, డి.ఎం. వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గుప్త, మరియు జిల్లా పౌరసరఫరాల అధికారి జిల్లా మేనేజర్, మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# బీసీ యువతకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ : టి. ఝాన్సీ రాణి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13):
నిరుద్యోగ బీసీ యువతీ యువకుల భవిష్యత్తును మెరుగుపరిచేందుకు, వారిని ఆర్థికంగా స్వయం సంపన్నులను చేయడానికి ఉచిత డ్రైవింగ్ శిక్షణ అందిస్తున్నారని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి. ఝాన్సీ రాణి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ శిక్షణను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హకీంపేట్, హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించను న్నారు. శిక్షణ వ్యవధి: 38 రోజులు (304 గంటలు). ప్రయోజనాలు: ఉచిత భోజనం, వసతి, శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు శాశ్వత లైసెన్స్ ఉచితంగా అందజేయబడుతుంది.

**అర్హతలు –**

అవసరమైన పత్రాలు:వయస్సు: ఎల్ఎమ్‌వీ: 18-45 ఏళ్లు, హెచ్ఎమ్‌వీ: 20-45 ఏళ్లు. విద్యార్హత: కనీసం 8వ తరగతి ఉత్తీర్ణత. అవసరమైన పత్రాలు: ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ:



రూ.1.50 లక్షలు, పట్టణ: రూ.2.00 లక్షలు), 3 పాస్‌పోర్ట్ ఫోటోలు, లెర్నింగ్ లైసెన్స్ (ఎల్ఎమ్‌వీ/హెచ్ఎమ్‌వీ).దరఖాస్తు వివరాలు:చివరి తేదీ: మార్చి 15 నుంచి మార్చి 31, 2025. దరఖాస్తు సమర్పణ స్థలం: జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం, మేడ్చల్-మల్కాజిగిరి. పని వేళలు: సాయంత్రం 5.00 గంటల వరకు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు వినియోగించు కోవాలి. ప్రభుత్వ ఉచిత శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటే, యువతీ యువకులు స్వయం ఉపాధి అవకాశాలను సొంతం చేసుకోవచ్చు అని మేడ్చల్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి టి. ఝాన్సీ రాణి సూచించారు.

# మా గ్రామాలను ఫ్యూచర్ సీటీలో కలపాలి

- కందుకూరు మండంలోని 7 గ్రామాల ప్రజల ధర్నా
- అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 13):తెలంగాణ ప్రభుత్వం 56 రెవెన్యూ గ్రామాలతో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న ఫ్యూచర్ సిటీలో మా గ్రామాలను కలపాలని 7 గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. గురువారం శ్రీశైలం జాతీయ రహదారి నేదునూరు గేట్ వద్ద నేదునూరు, బాచు పల్లి, జైత్వారం,పులిమామిడి, ధన్నారం, చిప్పలపల్లి, మురళీనగర్, దావూద్‌గూడ, పెద్దమతండ గ్రామ పంచాయతీల నాయకులు,ప్రజలు ధర్నా నిర్వహించారు. అనంతరం కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....కందుకూరు మండలంలో 35 గ్రామ పంచాయతీలో మాగ్రామాలు ఇదివరకే అభివృద్ధిలో వెనుకబడి ఉన్నామని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మాగ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, భవిష్యత్‌లో మరింత వెనుకబడి పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.




ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న అఖిలపక్ష నాయకులు

మాగ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు మాపోరాటం ఆగదని, రస్తారోకో, ప్రభుత్వం కార్యాలయాల ముట్టడితో మా ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేస్తామని అఖిలపక్ష నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఏడు గ్రామ పంచాయతీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆధ్వర్యంలో వీక్లీ సమీక్ష సమావేశం



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 13): మండల ప్రజా పరిషత్ కార్యాలయములో ఎంపీడీఓ అధ్యక్షతన వీక్లీ సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశములో ఇంద్దిరమ్మ ఇండ్లు, త్రాగు నీటి సమస్య సమ్మర్ యాక్షన్ ప్లాన్, ఎల్ఆర్ఎస్ స్కీం ఎన్ఆర్ఈజీఎస్ వర్క్స్, లేబర్ మొబలైజషన్, ఎస్ బి ఎం స్వచ్ఛ భరత్ మిషన్ మరుగు దొడ్ల నిర్మాణము పురోగతి హౌస్ టాక్స్ కలెక్షన్స్ పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్యామ, ఎంపీఓ రాజేష్, ఏపీవో, పంచాయతీ కార్యదర్శులు, టిఏలు పాల్గొన్నారు.

## పెద్దేముల్‌లో ఘనంగా హోళీ సంబరాలు...



పెద్దేముల్,మేజర్‌న్యూస్(మార్చి 13):
పెద్దేముల్ మండల కేంద్రంలో గురువారం హోళీ సంబరాలు ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలో యువకులు, పెద్దలు ఒకరికొకరు రంగులు పూసుకుని హోళీ వేడుకలను జరుపుకున్నారు. గురువారం రాత్రి పలు గ్రామాల్లో కామదహన కార్యక్రమం నిర్వహించారు.నేడు హోళీ పండుగను జరుపుకోనున్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం...

- ప్రమాదం అంచున విద్యుత్ తీగలు
- పట్టించుకొని అధికారులు





తాండూర్ రూరల్,మేజర్ న్యూస్(మార్చి 13):తాండూర్ మండలం సంకిరెడ్డి పల్లి గ్రామ సమీపంలోని ఓ రైతు పొలంలో వేలాడుతున్న విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉందని సమీప పొలాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంకిరెడ్డి పల్లి గ్రామం మీదుగా సరఫరా చేసే 11 కేవి విద్యుత్ వైర్లు పొలంలో వ్రేలాడుతున్నాయని జిన్ గుర్తి గ్రామానికి చెందిన రైతులు రాంచందర్, పద్మమ్మ గౌడ్‌లు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. పొలం వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్ నియంత్రణ ట్రాన్స్ఫార్మర్ వద్ద భద్రతపరంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇబ్బందిగా ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదని పేర్కొన్నారు. ప్రమాదం జరిగితే కానీ స్పందించరా అంటూ విద్యుత్ శాఖ అధికారుల తీరుపై రైతులు ప్రశ్నిస్తున్నారు.

## సీసీ రోడ్డు ప్రారంభించిన మాజీ సర్పంచ్ మేగావత్ రాజు నాయక్



సిసి రోడ్డు ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్

మహేశ్వరం, మేజర్ న్యూస్ (మార్చి 13) మహేశ్వరం మండలం ఎన్. డి తండాలో మాజీ సర్పంచ్ మెగావత్ రాజు నాయక్ సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి చొరవతో మహేశ్వరం మండల అభివృద్ధి కొరకై ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.50 లక్షలు మంజూరు చేయించారని వివరించారు. ఇందులో భాగంగా గురువారం ఎన్.డి తండాలో ఐదు లక్షల రూపాయలు నిధులతో సిసి రోడ్డు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాహేశ్వరం మండల ప్రజల తరపున సబితా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలి..



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 13): విద్యార్థులకు, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని సీతారం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో నాయకులతో కలిసి ట్రాఫిక్ డిసిపి టి. సాయి మనోహర్‌ని కలిసి మార్చి 21 నుండి ఏప్రిల్ 4వరకు ఉదయం 9.30 గంటలకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా మణికొండ మున్సిపల్ మర్రిచెట్టు, చింతచెట్టు, పాత ఆంధ్రాబ్యాంక్, లాలమ్మ గార్డెన్, పంచవటి కాలనీలో వాహనాల రద్దీ మరి ఎక్కువగా ఉంటుంది కావున అట్టి రద్దిని నియంత్రించడానికి వ్యవస్థని సమకూర్చి వసతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా డిసిపి స్పందించి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేంద్ర, ముత్తంగి లక్ష్మయ్య, యాలల కిరణ్, భానుచందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, యాలల బెన్ని, సయ్యద్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడుతున్న సీసీ బుర్ర స్వామిగౌడ్‌ను

# విధుల్లో నుంచి తొలగించాలి

● మహిళా సంఘం సభ్యులు డిమాండ్

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 13): మహిళా సంఘాల సభ్యులను వేధిస్తున్న సీసీ బుర్ర స్వామిగౌడ్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిగూడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాధిత మహిళలు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా మహిళా పరస్పర సహకారం సంఘంలో తాము తీసుకున్న అప్పులను క్రమంగా చెల్లించినప్పటికి సీసీ బుర్ర స్వామిగౌడ్ తరుచు ఫోన్లు చేసి మీరు చెల్లించిన అప్పులకు ఏలాంటి ఆధారాలు లేవని రిజిస్టర్లు కనిపించడం లేదని అప్పు కట్టాల్సిందేనని వేధిస్తున్నట్లు వాపోయారు. తక్షణమే స్వామిగౌడ్‌ను విధుల్లో నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సువర్ణ, చంద్రకళ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 13): దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామానికి చెందిన సండి ధన్ రాజ్ రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. దీంతో విషయం తెలుసుకున్న హైకోర్టు న్యాయవాది కదుమూరు ఆనందనీ తను అందుబాటులో లేకున్నా తమ అనుచరుల ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. గూద కృష్ణయ్య,గుని అంజయ్య మాజీ సర్పంచి సారంగి గునియారి చంద్రయ్య ఘంటసాల పెంటయ్య గట్టు వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వశిష్ట చికిత్సకు విద్యార్థులు

# చిరు ఆర్థిక సహాయం

● సంగెం ఖుర్దు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు చేయూత



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 13): మండలం పరిధిలోని సంగెంఖుర్దు ప్రాథమిక ఉన్నంత పాఠశాల విద్యార్థులు చిరు ఆర్థికసహాయం సొంత గ్రామానికి చెందిన, శివకుమార్, భానుప్రియ, దంపతుల కుమారుడు, 9 నెలల బాలుడు వశిష్టకు అరుదైన కాలేయ వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు రూ 22 లక్షలు అవసరమని తల్లిదండ్రులు అపన హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. విషయం తెలుసుకున్న సంగెంఖుర్దు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తమ దగ్గర ఉన్న పాకెట్ మనీని వశిష్ట వైద్యం కోసం సొంత గ్రామం విద్యార్థులు, ఉపాధ్యాయులు చికిత్సకు అందించాలని భావించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సతీదేవి, ఉపాధ్యాయులు, పరమేష, జయశ్రీ. స్కావెంజర్ అంజమ్మ తదితరులు త్వరలో కోలుకోవాలని ప్రార్థించారు.

# షాబాద్ దుర్గ వైన్స్‌లో యువకుడు దారుణ హత్య

**- వైన్ షాపులో చోరి కోసం వచ్చి గుర్తు తెలియని దొంగలు -అడ్డు వచ్చిన యువకుడి దారుణ హత్య -షాబాద్ సీఐ కాంతారెడ్డి**



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 13 ) :షాబాద్ మండల కేంద్రంలో ని వైన్ షాపు లో చోరి కోసం వచ్చి అడ్డుపడిన యువకుడి దారుణ హత్య చేసిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. షాబాద్ సీఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... షాబాద్ మండల కేంద్రంలోని శ్రీదుర్గా వైన్షాప్ పక్కన ఉన్న కూల్ పాయింట్లో షాబాద్ గ్రామానికి చెందిన చేగూరి బిక్షపతి అలియాస్ ప్రవీణ్(35) గత కొంత కాలంగ పనిచేస్తున్నాడు. పనిముగిసిన తరువాత రోజు మాదిరిగానే వైన్షాప్ పర్మిట్ రూంలో పడుకున్నాడు. గుర్తు తెలియని దుండగులు వైన్ షాప్ లో దొంగతనానికి పాల్పడ్డాడు. వైన్సాప్ వెనకాల గోడను పగుల గొట్టి పెద్ద రంధ్రం చేశారు. క్యాష్ కౌంటర్ లో ఉన్న . 40వేల నగదుతో పాటు, లిక్కర్ బాటిళ్లు, షాపులో ఉన్న సీసీ కెమెరా డివైజ్లు




ఎత్తుకెళ్లుతుండగా బిక్షపతి గమనించి. అడ్డుపడడంతో దండుగుల చేతిలో ఉన్న ఇనుప రాడుతో తలపై బలంగా కొట్టడంతో బిక్షపతి తలకు బలమైన గాయాలు కావడంతో అతడు అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన స్థలానికి చేరుకున్న చేవెళ్ల ఏసీపీ కిషన్, క్రైమ్ ఏసీపీ శంషక్ రెడ్డి , సీసీఎస్, ఎస్వోటీ సీఐలు ప్రశాంత్, రమణారెడ్డిలు డాగ్స్వాడ్, క్లూస్ టీం బృందం సందర్శించి దుండగుల ఆనవాళ్ల కోసం వివరాలు సేకరించారు. శవాన్ని పోస్టుమార్ధం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవపరీక్ష అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ మేరకు మృతుని తల్లి బాలమణి పిర్యాపు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

● కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కె. సుభాష్ గౌడ్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 13) అసెంబ్లీలో గౌరవ స్పీకర్ గారిని ఏకవచనంతో మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కే సుభాష్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పది సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన జగదీశ్వర్ రెడ్డికి అసెంబ్లీలో మాట్లాడే పద్ధతి తెలువదని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక అతిభ్రమించి అలా మాట్లాడటం సమంజసం కాదన్నారు. నోరు అదుపులో ఉంచుకొని మాట్లాడాలి అన్నరు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి లేకుంటే బయట తిరగనివ్వమని హెచ్చరించారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని ఎక్సైజ్ సూపరింటెండెంట్ భార్య మృతి

శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 13) ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ మహిళ మృతిచెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శంకర్పల్లి మండలం మోకిలా లో చోటుచేసుకుంది. మోకిలా సిఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ లోని ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో సూపర్డెంట్ గా విధులు నిర్వహించే రవీందర్ తన కుటుంబంతో మోకిలలో గల ఎన్ సి డి ఎవెన్యూలో గత కొన్ని రోజులుగా నివాసం ఉంటున్నాడు. బుధవారం రోజున సాయంత్రం పని నిమిత్తం తన భార్యతో కలిసి నార్సింగ్ కి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో మొకిలా లోని సుభిషి హెూమ్స్ వద్ద రోడ్డుపై గల యూటర్న్ వద్ద తన బండి మలుపుతుండగా వెనుక వైపు నుండి అతివేగంగా వస్తున్న ఆర్టిసి బస్సు ఢీకొని, హెూండా యాక్టివా పైనుండి రవీందర్ మరియు భార్య ఉమాదేవిలు కింద పడడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స నిమిత్తం కుటుంబీకులు శంకరపల్లి లోని లలిత ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డిలోని ధ్రువ ఆసుపత్రికి ఉమాదేవిని తరలించారు. కానీ అప్పటికే ఆమె మృతి చెందినట్లు అక్కడి డాక్టర్లు తెలిపారు. గాయపడిన రవీందర్ గచ్చిబౌలిలోని సన్ షైన్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. కాగా తీవ్ర గాయపడిన ఎక్సైజ్ సూపర్డెంట్ రవీందర్ ఈనెల 31న రిటైర్డ్ అవుతున్నాడని కుటుంబీకులు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదువరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరబాబు తెలిపారు.

## అశోక వన్ మాల్ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సత్కరించింది

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అశోకా డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ వెంచర్ అయిన అశోక వన్ మాల్, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించింది. ఇందులో భాగంగా మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం, స్ఫూర్తిదాయక మహిళలకు సత్కార సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా భద్రత, శ్రేయస్సు, సామాజిక బాధ్యత, నాయకత్వం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన మహిళలు తమ అనుభవాలను పంచుకున్నారు. మాల్ మేనేజ్‌మెంట్, మహిళల కృషిని గుర్తించి వారికి సత్కారం అందజేసింది.

సన్మాన కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు, రచయిత, నిర్మాత నీలకంఠ మరియు అశోక వన్ మాల్ మేనేజర్ క్షితిజ్ ప్రత్యేక అతిథులుగా హాజరై, గౌరవనీయ మహిళా నాయకులకు అవార్డులను అందజేశారు. సత్కారం అందుకున్న మహిళలు దంతుర్తి వెంకట్ రత్నం (84 ఏళ్ల సామాజిక కార్యకర్త) మహిళల హక్కుల కోసం చేసిన కృషికి గౌరవించబడ్డారు. నిషా కర్కి (సర్టిఫైడ్ మహిళా, చైల్డ్ కౌన్సెలర్) మహిళల భద్రత, రహదారి భద్రతలో ఆమె చేసిన కృషికి గుర్తింపు పొందారు. ఆకృష్ణ బెల్లానీ (మెరిడియన్ స్కూల్ ప్రిన్సిపాల్) విద్యా రంగంలో వినూత్న కార్యక్రమాలకు మార్గదర్శకత్వం వహించినందుకు సత్కరించారు.తాన్య దాగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైక్లింగ్ చేసి, సంకల్ప శక్తికి నిదర్శనంగా నిలిచినందుకు సన్మానించారు.ఈ సందర్భంగా అశోకా డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. జైదీప్ రెడ్డి మాట్లాడుతూ, “ఈ అసాధారణ మహిళల విజయాలను జరుపుకోవడం మా గౌరవంగా భావిస్తున్నాము. మహిళా సాధికారత కోసం మా నిబద్ధత అశోక వన్ మాల్ ద్వారా కొనసాగుతూనే ఉంటుంది” అని పేర్కొన్నారు.

## జియాగూడ ఇమాంపురా కమ్యూనిటీహాల్‌లో ఘనంగా మహిళా వారోత్సవ వేడుకలు

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్:అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా జియాగూడ ఇమాంపురాలోని కమ్యూనిటీహాల్‌లో నవ భారత సంఘం,ఐద్వాల సంయుక్త ఆధ్వర్యంలో మహిళా వారోత్సవాల కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి. జ్యోతి విచ్చేసి,ప్రసంగిస్తూ మహిళలు తమ హక్కుల సాధనకోసం అందరు కల్సికట్టుగా నడుంబిగించవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి వి. శశికళ,నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## షామీర్‌పేట్‌లో క్లస్టర్ స్థాయి పోటీలు - విద్యార్థుల ప్రతిభకు వేదిక



బహుమతులు పొందిన దేవర యంజాల్ విద్యార్థులు

షామీర్పేట,మేజర్ న్యూస్(మార్చి 13): షామీర్పేట మండలంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో క్లస్టర్ లెవెల్ చిల్డ్రన్స్ కాంపిటీషన్స్ ఘనంగా నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలోని 10 పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణు, మండల నోడల్ ఆఫీసర్ కమలాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు రవీంద్ర చారి, మహేష్, కుమార్, రాజు, సత్యం, అలాగే రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ప్రేరణనిస్తాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. పోటీల విజయవంతమైన నిర్వహణతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.